# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE
REACHING NATIONS

**India's National Spiritual Newspaper**

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXIX | YEAR OF OUR LORD JESUS CHRIST, MAY 2024 | NO. 06

## THE HOLY BIBLE



**Please memorize this portion**

కీర్తనలు 75 : 1-9

1. దేవా, వేము నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము నీవు సమీపముగా నున్నావని కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము నరులు నీ ఆశ్చర్యకార్యములను వివరించుదురు.
2. నేను యుక్తకాలమును కనిపెట్టుచున్నాను నేనే న్యాయమును బట్టి తీర్పు తీర్చుచున్నాను.
3. భూమియు దాని నివాసులందరును లయమగునప్పుడు నేనే దాని స్తంభములను నిలుపుదును
4. అహంకారులై యుండకుడని అహంకారులకు నేను ఆజ్ఞ ఇచ్చుచున్నాను.
5. కొమ్ము ఎత్తకుడి, ఎత్తుగా కొమ్ము ఎత్తకుడి పొగరుపట్టిన మాటలాడకుడి అని భక్తిహీనులకు నేను ఆజ్ఞ ఇచ్చుచున్నాను
6. తూర్పు నుండియైనను పడమటినుండియైనను అరణ్యమునుండియైనను హెచ్చు కలుగదు.
7. దేవుడే తీర్పు తీర్చువాడు ఆయన ఒకని తగ్గించును ఒకని హెచ్చించును.
8. యెహోవా చేతిలో ఒక పాత్రయున్నది అందులోని ద్రాక్షారసము పొంగుచున్నది, అది సంబారముతో నిండియున్నది ఆయన దానిలోనిది పోయుచున్నాడు భూమిమీదనున్న భక్తిహీనులందరు మడ్డితోకూడ దానిని పీల్చి మింగివేయవలెను.
9. నేనైతే నిత్యము ఆయన స్తుతిని ప్రచురము చేయుదును యాకోబు దేవుని నేను నిత్యము కీర్తించెదను.

# మన ప్రభువు యొక్క తల్లివంటి హృదయము!
# OUR LORD'S MOTHERLY HEART!

ఒకని తల్లి వానిని ఆదరించునట్లు నేను మిమ్మును ఆదరించెదను యెరూషలేములోనే మీరు ఆదరింపబడెదరు- యెషయా 66 : 13



గౌరవనీయులైన ముఖ్య సంపాదకురాలు, రెవరెండ్. ఏంజెలిన్ సెల్వకుమారి



పరలోకపు ఆశీర్వాదములతో మనలను ఆశీర్వదించు మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు నామములో శుభములు. ఈ నెల ప్రత్యేకమైన ప్రాముఖ్యతను కలిగియున్నది అదేమనగా తల్లుల దినము ప్రతిధ్వనించు పిలుపు ప్రపంచమంతట ఉన్న తల్లులందరికి తల్లుల దిన శుభాకాంక్షలను తెలియజేయుచున్నది. ఇటువంటి సంఘటనలు అనేకులకు సంతోషమును తీసుకొనివస్తాయి, అదే సమయములో అవి కొంతమందికి బాధతో కూడిన భావములను పుట్టిస్తాయి. నేను తల్లిని కాను కాబట్టి ఎందుకు దీనిని చదవాలి అని ఈ వర్తమానమును తిరస్కరించుటకు ముందు, దీనిని గురించి ఆలోచించుము. తల్లియొక్క దినము అనేది మాతృత్వమును పెంపొందించు స్ఫూర్తిని పొందుపరచు ఒక ఉత్సవము. మీరు తండ్రియైనా, సహోదరుడైనా, అంకులైనా, సహోదరియైనా లేక ఆంటీయైనా ఎవరైతే తల్లియొక్క పాత్ర మరియు బాధ్యతలను ఊహించారో వారికి ఈ రోజు మీ త్యాగపూరితమైన ప్రేమను జ్ఞాపకము చేసుకొని ఆనందించు రోజైయున్నది.

తరువాయి భాగము 3వ పేజిలో



**ప్రతిధ్వనించు పిలుపు**

## క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలసి ప్రార్థించు అవకాశమును !

5 నిమిషముల వర్తమానము మరియు ప్రార్థన!!

**ఇంగ్లీషు, హిందీ, తమిళ్ మరియు తెలుగు**

**ప్రతి దినము- ఉదయము 2 గంటలకు.**

తమిళ్ ఆదివారపు కార్యక్రమము- ఉదయము 8 : 30 నిమిషములకు.

# ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

## from your dearly beloved brother...



REACHING NATIONS



**యెహోవాయే నీతిమంతులకు రక్షణాధారము బాధ కలుగునప్పుడు ఆయనే వారికి ఆశ్రయదుర్గము.**
**కీర్తనలు 37:39.**

క్రీస్తునందు ప్రియులారా,

మన ప్రభువగు యేసుక్రీస్తు తండ్రియైన దేవుడు స్తుతింపబడునుగాక (1 పేతురు 1 : 3).

మీ తిరుగులేని ప్రార్థనలు మరియు ధైర్యముతో కూడిన సహకారము కొరకు మేము మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయుచున్నాము. దేవుని పనిపట్ల మీ ఔదార్యము మరియు సమర్పణను బట్టి దేవుడు మిమ్మును సమృద్ధిగా ఆశీర్వదించునుగాక.

ఏప్రిల్ మూడవ వారములో పిల్లలకొరకు విరామ బైబిల్ పాఠశాలను నిర్వహించాము, దేవుని యొక్క సమృద్ధియైన ఆశీర్వాదములతో ఇది విజయమును పొందుకొన్నది. ఈ విజయము చాలా స్పష్టముగా తెలియజేయబడినది. చెన్నైలోని విభిన్న పొరుగు ప్రాంతములనుండి అనగా చేపక్, వేలచెరి, బాలాజీనగర్ మరియు సంతోషపురమ్ అను మొదలగు ప్రాంతములనుండి వందలమంది పిల్లలు వచ్చారు, శ్రద్ధతో సిద్ధపరచిన పాఠ్య ప్రణాళిక ద్వారా పరిశుద్ధ లేఖనములు బోధించుట ద్వార పిల్లలు ఎంతగానో అభివృద్ధి చెందారు. ఆయన అనుగ్రహించిన వాటిని బట్టి దేవునికి స్తుతులు చెల్లించున్నాము మరియు ఈ పరిచర్యకు అలసిపోకుండ సహాయమును అందించిన సమర్పణ కలిగిన దేవుని సేవకులందరిని బట్టి మా హృదయపూర్వకమైన మెప్పును తెలియజేయుచున్నాము.



***Pr. Sam Selva Raj's Autobiography Team***

మేము పాస్టర్ యస్. శ్యామ్ సెల్వరాజ్ యొక్క జీవితచరిత్రను పుస్తక రూపములో ప్రచురించు కార్యమును పూర్తిచేయు చివరిదశలలో ఉన్నాము. మేము మీ సాక్ష్యములను కోరుకొనుచున్నాము, అవి పది వరుసలు మాత్రమే ఉండాలి మరియు అవి అతని పరిచర్య ద్వారా దేవుడు మీ ఆత్మీయ అభివృద్ధిలో ఏ విధముగా సహాయము చేశాడో తెలియజేసేవిగా ఉండాలి. అదనముగా, జీవితచరిత్రలో మీ చిత్రమును ఉంచుటకుగాను మీరు మాకు దానిని పంపించినట్లయితే మేము ఎంతగానో సంతోషించువారమైయున్నాము.

మేము రాబోయే నెలలో ప్రవేశించుటకు దినములు దగ్గరపడుతుండగా, మేము పనిని వేగవంతము చేయుటకు పిలువబడ్డాము. మేము మా బైబిల్ కళాశాలలనుండి 50 మంది విద్యార్థులకు సహకారము అందించుట అత్యవసరమని భావించాము ఏలయనగా వారు వారి చదువులను పూర్తిచేసుకొనుటకు సిద్ధపడుచున్నారు. ఈ భక్తి కలిగిన విద్యార్థులు త్వరగా మారుమూల ప్రాంతములలోనికి మరియు సవాలుతో కూడిన ప్రాంతములకు వెళ్లి వారి పరిచర్యను ప్రారంభము చేయబోవుచున్నారు. గ్రాడ్యుయేషన్ కార్యక్రమము 2024 జూన్ 01వ తేదిన నిర్వహించుటకు ప్రణాళిక చేయడము జరిగినది, ఇది వారి ఆత్మీయ జీవితములో ప్రాముఖ్యమైన మైలురాయిగా గుర్తించబడుతుంది. అదే సమయములో, నెహెమ్యా బైబిల్ కళాశాల నూతన విద్యార్థులకు 2024 జూన్ 03వ తేదిన తరగతులు నిర్వహించుటకు ప్రణాళికను సిద్ధము చేయడము జరిగినది.

### మా మిషన్ విధానము

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.


HON. EDITOR-IN-CHIEF
Rev. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.

HON. MANAGING EDITOR
Pastor Alex Samson Sam, B.Th., M.Div.

GENERAL MANAGER
Bro. N. Prakasam, M.A., M.Sc.(C&P), PGDHRM, MBA.

ADMINISTRATION
Sis. Jesy Veena Sam
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)

EDITORIAL BOARD
Dr. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Sis. Sajini Cherian
Sis. L. Mariya Anjalin, M.A., M.Sc., B.Ed.
Rev. Dr. K.R. Rajasekaran

EDITOR, PUBLISHER & PRINTER
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 98412 71858 95561 31858

E.MAIL
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in

WEBSITES
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com

YOUTUBE CHANNEL
Echo of His Call

మేము మా నెహెమ్యా బైబిల్ కళాశాల కొరకు హిందీ వ్రాయుట మరియు చదువుటలో ప్రావీణ్యము కలిగిన విద్యార్థులను గుర్తించుటకొరకు మీ ఆసక్తికరమైన ప్రార్థనలను వినయమనస్సుతో కోరుకొనుచున్నాము. అదనముగా, మేము ప్రభువు మార్గదర్శకత్వ-మును మరియు అనుగ్రహమును ఈ పరిచర్య ద్వారా జరుగుచున్న సమస్త కార్యములమీద ఉండాలని కోరుకొనుచున్నాము. దేవుడు మా గ్రామ ఉన్నత పాఠశాల మరియు సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాలకై విద్యార్థులు మరియు ఉద్యోగుల భర్తీ విషయములో దేవుడు జోక్యము చేసుకొనులాగున ప్రార్థనలో ఐక్యత కలిగి ఉందుముగాక.

అనేక సమస్యలు, ఇబ్బందులు, అక్కఱలమధ్యలో, మునుపుకంటే అధికముగా ప్రార్థనమీద ఎక్కువగా ఆధారపడవలసియున్నది. మా పరిచర్యకొరకు మీరు నిరంతరము విజ్ఞాపనలు చేయాలని మేము వేడుకొనుచున్నాము, దేవుని కృప మరియు కనికరము ద్వారానే మనము ప్రతి ఆటంకమును జయించుదుము అన్న సత్యమును తెలుసుకుందాము. మా ప్రార్థనలలో మిమ్ములను మేము ఎత్తిపట్టుకొనియుండగా, మన ప్రభువు కృప సమృద్ధిగా మనమీద కుమ్మరింపబడును-గాక. ఆమేన్!

క్రీస్తుయేసునందు మీ సేవకులు
పాస్టర్. అలెక్స్ శ్యాంసన్ శ్యామ్
పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్
(+91) 98412 71858 / 98410 71858,
E.mail : sam@echoofhiscall.org

## దయచేసి గమనించండి: ప్రతిధ్వనించుపిలుపు చదువరులు

మా ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ 5 నిమిషముల వర్తమానములను తెల్లవారుజామున 2 గంటలనుండి తమిళ్, తెలుగు, ఇంగ్లీషు మరియు హిందీ బాషలలో ప్రతిదినము ప్రసారము చేయుచున్నాము. వర్తమానములను చూడటము ద్వార మీరు దేవుని కృపను పొందుకొనగలరు.

అంతేకాకుండ, నా మొబైల్ నంబర్సను మీమొబైల్ ఫోన్స్ నందు సేవ్ చేసుకొనుము (+91) 98410 71858, (+91) 98412 71858

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్

1వ పేజి తరువాయి భాగము

## తల్లివంటి దేవుని ప్రేమ!

షరతులులేని త్యాగపూరితమైన ప్రేమను ధ్యానిస్తున్నప్పుడు అది నన్ను మన రక్షణకొరకై సిలువమీద తనను తాను అర్పించుకొనిన యేసుక్రీస్తు ప్రేమ దగ్గరకు నడిపించినది. ఆయన స్వార్థరహిత పని అనగా తన ప్రాణమును అర్పించుట ద్వారా మనము జీవించుచున్నాము, అసాధారణమైన ప్రేమను ఉదహరించుచున్నది. మనము దేవుని ప్రేమను తండ్రికి సంబంధించిన మాటలలో తరచుగా గ్రహిస్తుంటాము-



నడిపించడము, కాపాడటము, క్రమశిక్షణ. లేఖనము దేవుని ప్రేమను తల్లికి సంబంధించిన మాటలలో కూడ వివరించినట్లుగా అనేక ఉదాహరణలలో చూడగలము.

యెషయా 66:13 దేవుడిని ఆదరించు తల్లిగా వర్ణిస్తుంది, మరియు మత్తయి 23:37వ వచనము దేవుని ప్రేమను తల్లియొక్క త్యాగపూరితమైన మరియు షరతులులేని ప్రేమతో పోల్చడము జరిగినది.

ఒకవైపు, మేము దేవుడిని కఠినముగా క్రమశిక్షణలో ఉంచువాడిగా చూస్తాము, మనలను సరిచేయుట మరియు మనకు బోధించుట, మరొకవైపు, మనము ఆయనను లాలించు తల్లిగా చూస్తాము, ఈ తల్లి మన పట్ల షరతులులేని ప్రేమను చూపిస్తు, మన పొరపాట్లను కప్పుతుంది, మరియు తీర్పు తీర్చకుండ సంరక్షిస్తుంది.

ఈ ప్రత్యేక సందర్భములో, దేవుడు తల్లివలె మిమ్ములను కౌగలించుకొని, నిరంతరము సహకారము మరియు స్నేహమును ప్రత్యేకముగా ఒంటరిగా ఉన్న సమయములో అందించాలని నేను ప్రార్థించుచున్నాను. ఆయన సన్నిధి మీకు నిశ్చయతను కలుగజేయునుగాక, మార్గములోని ప్రతి అడుగున ఆయన మిమ్ములను షరతులు లేని ప్రేమతో ఆదరించునుగాక.

## బైబిలునుండి తల్లులు!

తల్లివంటి దేవుని గుణములను ధ్యానించు చుండగా, నా ఆలోచనలు బైబిలులోని అనేక తల్లులమీదికి ఆకర్షించబడ్డాయి ఈ తల్లులు వారి కుటుంబములను అనేక సవాళ్లతో కూడిన పరిస్థితుల మధ్యలోనుండి చక్కగా పెంచగలిగి ధృఢత్వమును కనబరచారు. వీరిలో, ఒక స్త్రీ ప్రాముఖ్యముగా కనబడతారు- హాగరు

## 1. హాగరు ఎవరు?

అనేకులు ఆమెను గురించిన కథతో పరిచయము కలిగియున్నారు అయితే ఎవరైతే పరిచయము లేకుండ ఉన్నారో వారికి హాగరును పరిచయము చేయనిమ్ము. హాగరు అను పేరు విడువబడిన లేక పారిపోయిన అనే అర్థమును తెలియజేస్తుంది. అస్పష్టమైన జీవితము మరియు గుర్తింపులేని జీవితము మరియు తరచుగా పరిహాస-మునకు గురియైన జీవితము. వాస్తవమునకు ఐగుప్తునకు సంబంధించిన దాసురాలు, ఈ హాగరును మనము అబ్రాహాము మరియు శారా అనే దంపతుల గృహములో చూస్తాము, ఈ దంపతులు పిల్లలు లేనటువంటివారు.

## దయచేసి ప్రార్థించండి!

2024 ఏప్రిల్ మరియు మే మాసము-లలో భారతదేశమంతట మా పరిచర్యల ద్వార వేసవికాలపు విరామబైబిల్ పాఠశాల నిర్వహించ-బడును. మేము మీ ప్రార్థనలను కోరుకొనుచున్నాము.

- సంపాదకుడు

అకస్మాత్తుగా, శారా ఊహించని రీతిలో సంతానము కొరకై హాగరును అబ్రాహామునకు భార్యగా ఇచ్చినది. క్షణములో, హాగరు యొక్క స్థితి దాసురాలినుండి ఇంటిలో ప్రాముఖ్యమైన రెండవ స్త్రీగా మార్పు చెందినది. తత్ఫలితముగా, ఆమె గర్భము ధరించి కుమారుని కని ఇష్మాయేలు అని పేరు పెట్టినది. సందేహము లేకుండ, హాగరు తాను పొందుకున్న నూతన ప్రాధాన్యతయందు ఆనందించినది, తన ప్రవర్తన మరియు ప్రత్యేకముగా అబ్రాహాము భార్యయైన శారా పట్ల పరస్పర చర్యలలో మార్పు వచ్చినది. అబ్రాహాము కూడ తనకు వారసుడు రాబోవుచున్నాడని సంతోషించాడు అయితే దేవుడు అతని సంతానము పట్ల వేరు ప్రణాళికలు కలిగియున్నాడని గుర్తించలేకపోయాడు. ఏది ఏమైనా, హాగరు యొక్క వైఖరి శారా విషయములో మారిపోయినది, నమ్రతను కోల్పోయినది, వారి సంబంధములో బేధములు ఏర్పడ్డాయి. శారా అసంతృప్తి చెందడముతో హాగరు పట్ల అసభ్యముగా ప్రవర్తించడము ప్రారంభించినది. తుదకు, దేవుని వాగ్దాన ప్రకారము శారా కుమారుడిని కన్నప్పుడు, హాగరు సంతానముతో తన కుమారుడు స్వాస్థ్యము పొందుకొను విషయములో వెనక్కి తగ్గినది. తత్ఫలితముగా, శారా హాగరు మరియు ఇష్మాయేలును ఇంటినుండి పంపించివేయుమని అబ్రాహామును బలవంతము చేసినది. ఈ విధముగా హాగరు అరణ్యములో ప్రత్యక్షము కావలసివచ్చినది ఏలయనగా ఆమె భర్తచేత విడిచిపెట్టబడినది, తన పేరునకు తగిన పరిస్థితిని తాను ఎదుర్కొనవలసి వచ్చినది. ఒంటరిగా మరియు విడిచిపెట్టబడిన, ఆమె తన కుమారుడైన ఇష్మాయేలుతో అరణ్యములో ఉండవలసిన పరిస్థితి. బైబిలులో ఉదహరించబడిన తల్లులు ఎదుర్కొనిన శ్రమలకు తీవ్రమైన నిబంధనగా హాగరు ఉన్నది.

### 2. అయిష్టముగా పాల్గొనుట- హాగరు

అబ్రాహాముతో వివాహము విషయములో హాగరుతో ఎవరు సంప్రదించలేదు, అంతేకాకుండ అతని యొద్ద నుండి వెళ్లిపోవుటకు ఆమె కోరుకున్నదా లేదా అని అడుగుటకు ఎవరు ఆమెను విచారించలేదు. ఆమె జీవితమంత, తీసుకొనిన చర్యలలో ఇతరులచేత నడిపించబడినది, ఈ విధముగా అయిష్టముగా పాలుపంపులు పొందవలసి వచ్చినది. మనలో ఎంతమంది అయిష్టముగా పాలుపంపులు పొందు పరిస్థితితో పరానుభూతిని పొందగలరు? హాగరుకు అధికారము లేకపోవడము అనేది స్పష్టముగా కనిపిస్తుంది. ఆమె తన స్వంత స్వరమును కలిగియుండలేకపోయినది. పురుషుడైన లేక స్త్రీయైనా, ఒకరు ఈ విధముగా విలపించవచ్చును - నా జీవిత నిర్ణయములన్నియు ఇతరులచేత తీసుకొనబడ్డాయి, ఆమె వ్యక్తిగత అభిప్రాయమును ఎవరు కోరుకొనలేదు, ఎవరు ఆమెయొక్క కోరికలు లేక చిత్తము పట్ల లక్ష్యము చేయలేదు. ప్రస్తుతము నేను ఇతరులచేత తీసుకొనబడిన నిర్ణయములచేత రూపించబడిన జీవితమును జీవించుచున్నాను.

ప్రియమైన స్నేహితులారా, మనము మన విశ్వాసమును దేవుని మీద ఉంచినట్లయితే సమస్తమును మేలుకొరకై జరుగునని బైబిల్ మనకు నిశ్చయముగా తెలియజేస్తుంది. ప్రస్తుతము అది అంతుచిక్కనిదిగా కనిపించినప్పటికి, దేవుని అనుమతి లేకుండ ఏది మన జీవితములో సంభవించదు. మన మేలుకొరకు భయంకరమైన పరిస్థితులను కూడ మార్చుటకు శక్తికలిగినవాడు దేవుడు. మన ప్రభువైన యేసుక్రీస్తు సర్వశక్తికలిగినవాడు - మనకు అనుకూలముగా ఏ పరిస్థితినైనా మార్చగలడు. మనము గ్రహించకపోయినప్పటికి, హాగరువలె, మనలను మనము ఆయన చేతులకు అప్పగించుకొన్నట్లయితే దేవుడు మన కొరకు ఏమి సిద్ధపరచాడో అది మన జీవితములో నెరవేరునట్లు ఆయన కార్యమును చేయును. కీర్తనలు 31:18 సెలవిచ్చినట్లుగా, మన భవిష్యత్తు ఆయన చేతిలో ఉన్నది. కాబట్టి, హాగరువలె అరణ్యమునకు మీరు ప్రయాణము చేస్తున్నట్లయితే అనగా ముందు ఏమి సంభవించబోవుచున్నదో ఎరుగనప్పుడు, లేక భవిష్యత్తును గురించిన అవగాహన లేనప్పుడు ఓదార్పును పొందుము. దేవుడు సమస్తమును తన నియంత్రణలో ఉంచుకొనియున్నాడని జ్ఞాపకముంచుకొనుము, ఆయన మీ మార్గములను నడిపించును. హాగరుయొక్క ఉదాహరణను అద్దము పట్టినట్లుగా ఊరక ఆయన చేతిని పట్టుకొని మీ చిత్తమును ఆయనకు సమర్పించుకొనుము.

బైబిల్‌లో ఆదికాండము 21:14నందు వివరించినట్లు, కాబట్టి తెల్లవారినప్పుడు అబ్రాహాము లేచి ఆహారమును నీళ్ల తిత్తిని తీసికొని ఆ పిల్లవానితో కూడ హాగరునకు అప్పగించి ఆమె భుజము మీద వాటిని పెట్టి ఆమెను పంపివేసెను. ఆమె వెళ్లి బెయేర్షెబా అరణ్యములో ఇటు అటు తిరుగుచుండెను.



***Hagar with her son in the desert***

...... తరువాయి భాగము 6వ పేజిలో

నెహెమ్యా బైబిల్ రెషిడెన్షియల్ / సాయంకాల కళాశాల,
వెలచ్చెర్రి / చేపక్ మరియు సంతోషపురమ్, చెన్నై.
ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE REACHING NATIONS
మీడియమ్: హింది /తమిళ్
Regd. Candidate for Membership ATA NEHEMIAH BIBLE COLLEGE CHENNAI ★ ECHO OF HIS CALL ★ Estd.: 1969
సభ్యత్వముకొరకు రిజిస్టర్ చేసుకొన్న క్యాండిడేట్ ఏసియా థియాలజికల్ అసోసియేషన్ (ATA)
గడచిన 54 సంవత్సరములనుండి సీనియర్ పాస్టర్లు మరియు
అంతర్జాతీయ క్రైస్తవ నాయకులచేత గుర్తించబడినది
అర్హత: 10వ తరగతి మరియు దానిపైన
అడ్మిషన్‌కొరకు త్వరపడండి!
Certificate in Ministry
Diploma in Theology
Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org
✶ ONLINE CLASSES ARE AVAILABLE ✶

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు



భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## మే 19 2024 నుండి జూన్ 18 2024 వరకు

ECHO OF HIS CALL MINISTRIES
SINCE 1969

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## ✝ వీటివిషయమై దేవుని స్తుతించుడి.....

మే 19. మన సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల, నెహెమ్యా బైబిల్ కళాశాల, మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సు అను మొదలగునవి అక్కఱగలవారికి సేవచేయుటకు సమర్పించుకున్నందుకు.

మే 20. మా అనువాదకులు, ఉపసంపాదకులు, కో-ఆర్డినేటర్లు, మరియు వారి కుటుంబములను బట్టి.

మే 21. మా సీనియర్ పాస్టర్ మరియు అతని కుటుంబ సభ్యులను సమస్త కీడు ప్రభావములనుండి కాపాడుచున్నందుకై.

మే 22. కనికరముతో కూడిన ఆయన కౌగలింపు మా ప్రార్థన భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు, మరియు గ్రేట్ కమీషన్ భాగస్వాములు, మరియు వారి కుటుంబములపై ఉన్నందుకు.

మే 23. మా బైబిల్ కరస్పాండెన్స్ కోర్సు మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సు అభివృద్ధిని బట్టి.

మే 24. మా పరిచర్య అక్కఱలన్నిటి విషయములో ఆశ్చర్యకరమైన ఏర్పాటును కృతజ్ఞతతో గుర్తించినందుకు.

మే 25. మా ప్రధాన సంఘము మరియు శాఖ సంఘముల యొక్క సభ్యులందరికి ఆశీర్వాదములను విస్తరింపజేసినందుకు.

మే 26. గందరగోళముల మధ్యలో మరియు యుద్ధ భయములో అన్ని దేశాలు దేవుని కాపుదలను వెదకుచున్నందుకు.

మే 27. రాజకీయ మరియు మత వ్యతిరేకతలు ఉన్నప్పటికి, మన క్రైస్తవ పరిచర్యలు నిరంతరము ముందుకు కొనసాగుచున్నాయి.

మే 28. సమాజములోని అన్ని విభాగములలో స్త్రీల సాధికారతకోసము పాటుపడుచున్నందుకై.

మే 29. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాలను మంచి క్రైస్తవ ఉపాధ్యాయులు మరియు ప్రిన్సిపాల్‌తో ఆశీర్వదించినందుకై.

మే 30. ప్రధాన సంఘము మరియు శాఖ సంఘములయొక్క మా పాస్టర్లు మరియు సీనియర్ నాయకులను దేవుడు ఆశీర్వదించినందుకు.

మే 31. మా ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యల ఉద్యోగస్థులు మరియు వారి కుటుంబముల కాపుదలను బట్టి.

జూన్ 01. మా రెసిడెన్షియల్ మరియు సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాలకు నూతన విద్యార్థులను ఇచ్చినందుకు.

జూన్ 02. మా సువార్త ముద్రణాయంత్రము మరియు దానియొక్క శక్తివంతమైన పనివారిని బట్టి.

జూన్ 03. మా ఐదు నిమిషాల యూట్యూబ్ వర్తమానములకొరకు సాక్ష్యములు మరియు సబ్‌స్క్రైబర్లు పెరుగుచున్నందుకు ఆనందించుటను బట్టి.

## ✝ వీటి కొరకు ప్రార్థించుము.....

జూన్ 04. యౌవనస్థులు హింస మరియు నరహత్య అను అపవిత్రాత్మలనుండి విడుదల పొందునట్లు మరియు వారు పరిశుద్ధాత్మతో నింపబడునట్లు.

జూన్ 05. అన్ని కుటుంబములలో సమాధానము పరిపాలనచేయుటకు.

జూన్ 06. క్రైస్తవ విద్యా సంస్థలు ప్రపంచవ్యాప్తముగా మంచి పేరును కలిగియుండునట్లు.

జూన్ 07. క్రైస్తవులు దేవుని వాక్యమును మదిలో చేర్చుకొని క్రీస్తువంటి రూపమును పొందుకొనుటకొరకు.

జూన్ 08. మా పరిచర్య విస్తరణలు మరియు ప్రపంచమంత సువార్త విస్తరించబడునట్లు.

జూన్ 09. మా సీనియర్ పాస్టర్ యొక్క జీవిత చరిత్ర సఫలతను బట్టి.

జూన్ 10. సంఘములలో దుర్మార్గమైన శక్తులకు వ్యతిరేకముగా దైవిక కాపుదల ఉండునట్లు.

జూన్ 11. దేశాల మధ్య సమాధానము మరియు ఆర్థిక అభివృద్ధి కొరకు.

జూన్ 12 సువార్త అందని ప్రదేశములలో సువార్తను తీసుకొనివెళ్లే విషయములో మనలను బలపరచుట కొరకు.

జూన్ 13. అనేక అంశములు మరియు కొలతలలో మా పరిచర్యలు విస్తరించబడునట్లు.

జూన్ 14. అన్ని క్రైస్తవ సంస్థలమీద ఆశీర్వాదములు మరియు కాపుదల ఉండుటకొరకు.

జూన్ 15. మా రెసిడెన్షియల్ మరియు సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాల 2024-2025వ అకాడమిక్ సంవత్సరమునకుగాను తగిన విద్యార్థుల ప్రవేశము కొరకు.

జూన్ 16. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల 2024-2025వ అకాడమిక్ సంవత్సరమునకుగాను నూతన విద్యార్థుల ప్రవేశము కొరకు.

జూన్ 17. మా సహకారులు, శ్రేయోభిలాషులు, మరియు స్నేహితులు అనగా మా పరిచర్యలను ప్రార్థన మరియు ఆర్థిక సహకారముల ద్వార కాపాడుచున్నారో వారిని బట్టి.

జూన్ 18. భూమిమీద ఆయన రాజ్యమును అభివృద్ధిలోనికి తీసుకొనివెళ్లుటకు మేము అనేక నూతన దర్శనములను పొందుకొనునట్లు.

4వ పేజి తరువాయి భాగము

ధనవంతుడైన అబ్రాహాము కలవరముతో కొంత ఆహారమును మరియు నీళ్ల తిత్తిని మాత్రమే ఇచ్చాడు. ఔదార్యముగా అతడు ఇవ్వాలని ఒకడు ఆశిస్తాడు-ఒకవేళ దాసులను పంపి పుష్కలమైన సదుపాయములతో హాగరును పంపియుండవలసినది. ఏది ఏమైనా, అతడు ఆ విధముగా చేయలేదు. ఒకవేళ అబ్రాహాము దేవుడిని హాగరు తన ఆశ్రయముగా మరియు తనకు కావలసినవాటిని అనుగ్రహించువాడిగా చేసుకోవాలని ఉద్ధేశించాడేమో, అయితే అతని ఉద్దేశములు మనకు స్పష్టముగా తెలియవు.

హాగరు, విడిచిపెట్టబడినది మరియు ఒంటరిగా ఉండినది, అరణ్యములో ఒంటరిగా హాగరు తన కుమారుడిని పెంచవలసిన కష్టమైన పనిని ఎదుర్కొనినది. ఎటువంటి ఆర్థిక సహకారము లేకుండ లేక ఆధారపడటానికి కుటుంబము ఏమియు లేకుండ ఆమె భారమైన కష్టమును అనుభవించినది. యెషయా 54:5వ వచనమునందు బైబిల్ సెలవిచ్చునదేమనగా- నిన్ను సృష్టించినవాడు నీకు భర్తయైయున్నాడు- ఆయన పేరు సర్వశక్తిమంతుడైన ప్రభువు, ఇశ్రాయేలీయుల పరిశుద్ధుడు అనేది ఆయన పేరు. అటువంటి స్త్రీలకు బైబిల్ నిశ్చయముగా చెప్పునదేమనగా - దేవుడు వారి భర్తయై మరియు వారికి దయచేయువాడైయున్నాడు, ఓదార్పును మరియు ప్రోత్సాహమును ఆయన అనుగ్రహించువాడై యున్నాడు.

## 3. హాగరు మరియు ఆమె కుమారుడు!

సందేహములేకుండ అగ్నిపరీక్ష హాగరునకు మరియు కుమారుడికి చాలా కష్టముగా ఉండెను, చివరికి అది కుమారుడు క్రింద పడిపోయె విధముగా దారితీసినది. తన కుమారుడు మరణించబోవుచుండుట చూచి హాగరు హృదయము బ్రద్ధలై పోయి ఉండవచ్చును. ఆదికాండము 21:16 నందు, ఈ విధముగా వ్రాయబడినది, యీ పిల్లవాని చావు నేను చూడలేను.


Hagar wept for her son

ఆమె ఏడ్చినది, తన కుమారుని సజీవముగా ఉంచుటలో నిరాశచెందినది, అయినప్పటికి తుదకు శక్తిలేనిదిగా ఉండిపోయినది. మీరు ప్రియముగా పట్టుకొనిన వ్యక్తి దూరముగా జారిపోవుట అను సంఘటనను చూచుట అనే బాధను ఊహించుము. ఆమె తన చీకటి క్షణములో, సహాయము మరియు ఓదార్పు కొరకు ప్రభువు వైపునకు తిరిగినది.

తల్లియొక్క అందమైన లక్షణాలను ధ్యానిస్తుండగా, దేవుడు ఏ విధముగా తల్లులను వారి పిల్లలకు ఆశీర్వాదకరమైన వాహకాలుగా ఉపయోగించునో మనము సాక్షులుగా ఉన్నాము.

**తన కుమారుడి కొరకు**
**దేవునికి తల్లియొక్క**
**తీవ్రమైన విజ్ఞాపన!**

**(ఎ) తల్లి కేకవేసినప్పుడు, దేవుడు ఆమె కుమారుడియొక్క తీవ్రమైన అక్కఱను తీర్చినది!**

17వ వచనములో, వారి నీరు అయిపోయినప్పుడు, హాగరు మరియు ఆమె కుమారుడు వారి బలమును కోల్పోయి, నిరాశకు లొంగిపోయారు. హాగరు బాధతో క్రుంగిపోయి తన కుమారుడి క్షీణదశను చూడలేకపోయినది. వారు అరణ్యములో ఒక గురిలేకుండ తిరిగారు, దిక్కులేనివారుగా లేక భవిష్యత్తు పట్ల నిరీక్షణ లేనివారుగా ఉండిపోయారు. వారి సదుపాయములు క్షీణించినతరువాత, తన కుమారుడి మరణమును గురించిన దూసుకొస్తున్న సంఘటన భరించలేనిదిగా మారిపోయినది.

యీ పిల్లవాని చావు నేను చూడలేనని అనుకొని, వింటి వేతదూరము వెళ్లి అతని కెదురుగా కూర్చుండెను. ఆమె యెదురుగా కూర్చుండి యెలుగెత్తి యేడ్చెను. ఆదికాండము 21:16

తల్లి మొఱ్ఱపెట్టినప్పుడు, దేవుడు ఆ చిన్నవాని మొఱ్ఱను వినెను. మన ప్రార్థనల ద్వార, దేవుడు మన ప్రార్థనలను వినుట మాత్రమే కాదు గాని ఆయన మన కన్నీళ్లను చూస్తాడు మరియు మన బాధను అనుభవిస్తాడు. ప్రతి కన్నీరు దేవుని బుడ్డిలో యుంచబడియున్నవి (కీర్తనలు 56:8). తల్లి తన పిల్లలకొరకు ప్రార్థన చేసి మరియు విజ్ఞాపన చేసినప్పుడు, దేవుడు వారి అక్కఱలను తీర్చును. దేవుడు ఆ చిన్నవాని మొఱ్ఱను విన్నాడు అని బైబిలు వివరిస్తుండగా, తల్లి యొక్క మొఱ్ఱనే దేవుడు ప్రార్థన విని స్పందించునట్లుగా చేసినది. హాగరు వంటి సాహసోపేతమైన ప్రార్థనలు వినుట మాత్రమే కాదు ఇష్మాయేలు వంటి నెమ్మదితో కూడిన మనవులను కూడ వింటాడు.

తరువాయి భాగము 9వ పేజిలో

## నెహెమ్యా బైబిల్ కళాశాల

### గ్రాడ్యుయేషన్ కార్యక్రమము, 2023-2024




స్థలము : బి కె యన్ హాల్, పురసవాల్కమ్, చెన్నై-07.
తేది : జూన్ 01, 2024 (శనివారము)
సమయము: సాయంకాలము 5 గంటలకు

దాదాపు 50 మంది విద్యార్థులు వారి చదువులను ముగించుకొని మిషన్‌ఫీల్డులకు పంపబడబోవుచున్నారు.

మేము 2024-2025 అకాడమిక్ సంవత్సరమునకు తమిళ్ మరియు హిందీ కోర్సులకు 75 మంది విద్యార్థులను అక్కఱగా కలిగియున్నాము. దయచేసి ఈ మనవికొరకు ప్రార్థన చేయుము. Admissions are going on for the next academic year 2024-2025.

## ప్రధాన కార్యాలయములోని మా పరిచర్యల కొరకు దయచేసి ప్రార్థించుము

1. ప్రార్థన కార్యక్రమము - 24 గంటలు
2. బైబిల్ కోర్- బైబిల్ కరస్పాండెన్స్ కోర్సులు - ఇంగ్లీషు, తమిళ్ మరియు హింది
3. ప్రతిధ్వనించు పిలుపు - మాస పత్రికలు
   ఇంగ్లీషు, తమిళ్, మళయాళమ్, తెలుగు, హింది, కన్నడ, మరాఠి, గుజరాతి, బెంగాలి, ఒడియా, నేపాలి, అస్సామెసె, పంజాబి, ఉర్దు, సిన్హల మరియు ఆఫ్రికన్
4. నెహెమ్యా బైబిల్ కళాశాలలు ( మూడు కేంద్రాలు) ( సాయంకాల మరియు రెసిడెన్షియల్)
5. వేదాంత కరస్పాండెన్స్ కోర్సులు - ఇంగ్లీషు మరియు తమిళము
6. సువార్త భాగస్వాములు (పాస్టర్ల నెట్‌వర్క్)
7. శిక్షణ కార్యక్రమములు
8. క్రూసేడులు
9. సాహిత్యమును పంచుట మరియు దానిని కొనసాగించుట
10. సువార్త ముద్రణా యంత్రము - ప్రచురణలు
11. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల - గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల
12. సండేస్కూల్స్ : ఆదివారము ఉదయము 8:30 మరియు సాయంకాలము 4 గంటలకు
13. తమిళ కార్యక్రమములు : ఆదివారము ఉదయము 8 మరియు 10 గంటలకు
14. హిందీ కార్యక్రమములు : ఆదివారము సాయంకాలము 4 గంటలకు
15. తెలుగు కార్యక్రమము : ఆదివారము సాయంకాలము 5 గంటలకు
16. ఇంగ్లీషు మరియు తమిళ కార్యక్రమము : ఆదివారము సాయంకాలము 6 గంటలకు
17. స్త్రీల ప్రార్థన : బుధవారము సాయంకాలము 5:30 గంటలకు
18. పురుషుల ప్రార్థన : శుక్రవారము సాయంకాలము 7 గంటలకు
19. శిష్యత్వపు సమావేశము : శనివారము సాయంకాలము 6 గంటలకు
20. గృహ కూడికలు : మంగళ మరియు గురువారము సాయంకాలము 6:30 గం.
21. ప్రత్యేక ప్రభువు బల్ల : ప్రతి నెలలో మొదటి ఆదివారము ఉదయము 6 గం.
22. పరిచారకుల పున:సమీక్ష సమావేశము : మొదటి శనివారము సాయంకాలము 5:30 గంటలకు
23. తలిదండ్రుల ప్రార్థన : మొదటి ఆదివారము సాయంకాలము 4 గంటలకు
24. రాత్రి పార్థన : రెండవ శుక్రవారము రాత్రి 9:30 గంటలకు
25. ఉపవాస ప్రార్థన : మూడవ శనివారము ఉదయము 9:30 గంటలకు
26. ప్రభువు బల్ల : రెండవ ఆదివారపు కార్యక్రమములు
27. యౌవనుల మరియు పిల్లల ప్రార్థన : ప్రతిరోజు రాత్రి 10 గంటలకు
28. ఉద్యోగస్థుల ధ్యానము : ప్రతిరోజు ఉదయము 9 గంటలకు
29. కార్యాలయము : ఉదయము 9 నుండి రాత్రి 9 వరకు (ఆదివారములు తప్ప)

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

**భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే**

### 1. బైబిల్‌కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద మేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హింది-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే టైటిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్మల్ని ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విద్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. "ECHO OF HIS CALL EDUCATIONAL TRUST" అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

**(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)**

**చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)**

## యేసుక్రీస్తునందు మనము ఎటువంటి స్నేహితుడిని కలిగియున్నాము!
## నా విమోచకుడు సజీవుడని నేనెరుగుదును – యోబు 19 : 25

నా పరిచర్య తొలిదినములలో, నేను దేవునిచేత అనుమతించబడిన అనేకమైన కష్టములను మరియు శ్రమలను అనుభవించాను. ఆర్థిక ఒత్తిడులు నా మీద భారముగా ఉండెను, శాశ్వత పరిచర్య ప్రధాన కార్యాలయములను స్థాపించు అంశము సాధించ-లేనిదిగా ఉండెను. తత్ఫలితముగా, నేను నిరంతరము ఒక చోట నుండి మరొక చోటికి మారుచు ఉంటిని, నివాసస్థలము మరియు కార్యాలయము తరచుగా మార్చుచు ఉంటిని.

1980వ సంవత్సరములో, ఒక ప్రత్యేకమైన తీవ్రమైన బాధ నన్ను తాకినది. జ్వరముచేత బాధించబడి మరియు విపరీతమైన బాధ నా శరీరమంతట ఉండెను ప్రత్యేకముగా నా మెడవద్ద. నన్ను నేను సంకటస్థితిలో కనుగొన్నాను. నేను పరిచర్య-చేయు స్థలము ముఖ్యముగా క్రైస్తవేతరులతో కూడికొనినదైయుండెను కాబట్టి నేను ఒంటరివాడనుగా మరియు స్థానిక ప్రజలచేత సహకారము పొందనివాడుగా ఉండి బాధపడుచుంటిని. నా అనారోగ్యము మరియు ఒంటరితనము అను లోతైన సమస్యల సమయమున, నేను నా స్నేహితుడిని సమీపించి ఒక రాత్రి తనకు తోడుగా ఉండుమని వేడుకున్నాను. గతములో నేను అతనికి సహాయము చేసినప్పటికి, అతడు నా మనవిని నిర్మొహమాటముగా తృణీకరించాడు. నేను ఆ రాత్రి ఊహించలేనటువంటి బాధను అనుభవించాను.

మరుసటి ఉదయము, దయగల మనుష్యులు నన్ను ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొనివెళ్లారు, ఇక్కడ కూడ నేను మరొకసారి నా బాధను అనుభవించుటకు ఒంటరిగా విడిచిపెట్టబడ్డాను. బాధపడు దినములను అనుభవించిన తరువాత, వైద్య అధికారులు శస్త్రచికిత్స ఖచ్చితముగా చేయాలని చెప్పారు. ఏది ఏమైనా, ఇవ్వబడిన నా పరిస్థితుల వలన, నేను అటువంటి పద్ధతి ద్వారా వెళ్లుటకు రిజర్వేషన్లను ఆశ్రయించాను మరియు బదులుగా ప్రార్థన వైపునకు నేను తిరిగాను. లోక భోగములను అనుభవించు అవకాశము నాకున్నప్పటికి నా పరిచర్యలో నేను అసంఖ్యాకమైన సవాళ్లను ఎదుర్కొని వాటిని నేను ఉచ్చరించాను. నా చర్య అంతయు నేను చెప్పుకొనగా నీవు నాకు ఉత్తర-మిచ్చితివి ( కీర్తనలు 119:26).

తరువాత, ఒక విధిలేని రాత్రి నేను తీవ్రముగా ప్రార్థించుచుండగా, స్వస్థపరచు దేవుని హస్తము నా మీద ఉండుట నేను అనుభవించాను. నేను ఆ స్థితిని గ్రహించి వైద్యుడికి నా అనుభవమును తెలియజేశాను. సానుభూతితో స్పందించి, వైద్యుడు నేను గ్రహించాను అని వ్యాఖ్యానించాడు. యేసుక్రీస్తు మమ్ములను స్వస్థపరచాడని చెప్పుచు అనేకమంది క్రైస్తవులు చికిత్సను తిరస్కరించుదురు. మీరు కూడ అటువంటి ప్రకటనను చేయుదురు. తరువాత అతడు కృపతో ఎటువంటి శస్త్ర చికిత్స లేకుండ మరియు మందులు ఏమి వ్రాయకుండ ఇంటికి పంపించివేశాడు. నిజముగా, దేవుడు నా విశ్వాసమునకు అనుకూలముగా తన శక్తిని ప్రదర్శించాడు, నేను ఆయనయందు విశ్వాస-ముంచిన కారణమున నా బాధనుండి నన్ను విడిపించాడు.



*Divine touch of Jesus Christ!*

దేవుడు 36 సంవత్సరములకు ముందు నన్ను సంపూర్ణముగా స్వస్థపరచాడు అప్పటినుండి నేను ఆ వ్యాధిచేత మరల తాకబడియుండలేదు. అసమానముగా మరియు నునుపుగా లేని మార్గములలో నేను డ్రైవింగ్ చేసినప్పటికి, నేను ఇంతకాలము వెన్నుముఖ నొప్పి లేక మెడ నొప్పిని కలిగి-యుండలేదు. నేను ప్రతిదినము 20 గంటలు కార్యాలయ పని మరియు వాక్యము చెప్పు పనులు కలిగియున్నప్పటికి, అలసట తరచుగా కాదు గాని అరుదుగా నన్ను బాధిస్తుంది. దేవుని స్వస్థపరచు హస్తము బాధనుండి నన్ను విడిపించుట మాత్రమే కాదు సమృద్ధియైన ఆశీర్వాదమును నాపై కుమ్మరించినది. ప్రారంభములో, నా ప్రక్కన ఒకే ఒక స్నేహితుడు ఉండేవాడు, అయితే ప్రస్తుతము, దేవుడు నాకు స్నేహమును ప్రపంచమంతట అనుగ్రహించాడు మరియు నన్ను మరియు నా పరిచర్యను అభివృద్ధి పరచుచున్నాడు.

ప్రియమైన స్నేహితుడా, మన ప్రభువైన యేసుక్రీస్తు ప్రత్యేకముగా అన్నిటికి మించి మనతో నిలుచును, ఈ లోకపు గాఢాంధకారము ద్వార మనలను నడిపిస్తాడు. మీ నిజమైన స్నేహితుడిగా మరియు దేవునిగా ఆయనను హత్తుకొనుము. ఆయన నియమిత కాలములో నీతిమంతల మార్గమును వెలిగింపజేయును. మీరు ఆయనను మీ జీవితములోనికి మీ ప్రభువు మరియు రక్షకునిగా ఆహ్వానించకపోతే, దానిని చేయుము, మరియు ఆయన దైవిక నడిపింపు క్రింద సేవ ప్రయాణములో బయలుదేరుము. ఆయన నాయకత్వము నన్ను ప్రతిదినము కాపాడును, మరియు ఆయన మీ జీవితములో కూడ దానిని చేయునని నేను నిశ్చయముగా చెప్పుచున్నాను.

యెషయా 43:19 ప్రకటించునదేమనగా, నేను అరణ్యములో త్రోవ కలుగజేయుచున్నాను ఎడారిలో నదులు పారజేయుచున్నాను.

6వ పేజి తరువాయి భాగము...

మీ బిడ్డ కొరకు నేడు మీరు తీవ్రముగా ప్రార్థించు అవసరత కలిగియున్నట్లయితే, కారణము ఏమైన ఉండవచ్చు, ప్రభువునకు మొఱ్ఱపెట్టుము, ఆయన మాత్రమే మీ పిల్లల అక్కఱలను తీర్చును. సిలువలో మరణించి తిరిగి లేచి మనందరికి విజయము అందించిన ప్రభువును వెదకుము.

## (బి) తల్లి మొఱ్ఱపెట్టినప్పుడు, ఆమె తన కుమారుడి స్థానములో నిలిచినది.

హాగరు తన కుమారుడి పాత్రను తలంచినది మరియు మాటను చెప్పుటకు కూడ కుమారుడు బలము లేకుండ ఉన్నప్పుడు ఆమె ప్రార్థించినది. ఈ తీవ్రమైన క్షణములో, తల్లియొక్క ప్రేమ విస్తరించినది ఏలయనగా ఆమె మరణావస్థలో ఉన్న తన కుమారుడి కొరకు ఆమె జోక్యము చేసుకొన్నది. అతడు బలమును మరియు చిత్తమును కోల్పోయి నిరాశకు లోనయ్యాడు. అయినప్పటికి, అతనికి బదులుగా, ఆమె తన స్వరమును లేవనెత్తి మొఱ్ఱపెట్టినది.

త్యాగపూరితమైన మాతృత్వ స్వభావమునకు ఇది యొక నిబంధన, ఇది మనము మన పిల్లల కొరకు విజ్ఞాపన చేయునట్లు బలవంతము చేయుచున్నది. దేవుని ప్రేమనుండి దూరమైన కుమారుడో లేక కుమార్తెయో మీరు కలిగియున్నట్లయితే లేక శారీరక లేక మానసిక రోధనతో వారు పెనుగులాడుచు ఉన్నట్లయితే మరియు వారు ప్రార్థన మరియు విశ్వాసము అను విషయాలను వాడుకలో ఉంచకపోయినప్పటికి, మీరు వారి కొరకు దేవునికి ప్రార్థన చేయగలరు. వారి కొరకు నిలువబడుటలో, తల్లి వారి ఆత్మీయ మరియు లోక అక్కఱలకొరకు ఆసక్తితో ప్రార్థన చేయాలి, వారి తరుపున దేవునికి మొఱ్ఱపెట్టాలి.

తల్లి ప్రార్థించినప్పుడు, దేవుడు విన్నాడు మరియు జవాబును అనుగ్రహించాడు.

మన పిల్లల క్షేమము కొరకై మనము ఆయనను వేడుకొనుట అనునది పవిత్రమైన విధియై ఉంటున్నది. తల్లులారా, మన పిల్లలు మరియు మనవండ్లు మరియు మనవరాండ్ర కొరకు మన స్వరములను లేవనెత్తుదాము మరియు మొఱ్ఱపెట్టుదము.

> నీ పిల్లలందరు యెహోవాచేత ఉపదేశము నొందుదురు నీ పిల్లలకు అధిక విశ్రాంతి కలుగును- యెషయా 54 : 13.

## (సి) తల్లి మొఱ్ఱపెట్టినప్పుడు, దేవుడు కుమారుడిని ఆశీర్వదించి తన భవిష్యత్తు ప్రణాళికలను బయలుపరచాడు! 18-20 వచనములు

తల్లి ఏడ్చి మొఱ్ఱపెట్టినప్పుడు, దేవుడు ఆశ్చర్యరీతిలో నీరు అందించడము మాత్రమే కాదు ఆమె కుమారుడిపై జీవమును అనుగ్రహించాడు. ఆయన అతనిని బలీయమైన వ్యక్తిగా మార్చివేశాడు, గొప్ప విధిని సూచించాడు. అంతేకాకుండ, తల్లియొక్క ఆసక్తి కరమైన ప్రార్థన వలన, దేవుడు ఆమెకు ఇష్మాయేలు భవిష్యత్తును బయలుపరచాడు.



*Hagar's son*



*Angel of God spoke to Hagar*

నీవు లేచి ఆ చిన్నవాని లేవనెత్తి నీ చేత పట్టుకొనుము. వానిని గొప్ప జనముగా చేసెదనని ఆమెతో అనెను ( ఆదికాండము 21 : 18).

తల్లులు ప్రార్థించునప్పుడు, మన పిల్లల పట్ల దేవుని ప్రణాళికలు బయలుపరచబడతాయి. మనము జవాబులను ఎక్కడో వెదకవలసిన అవసరము లేదు. దేవుడు ప్రార్థించు తల్లులకు వాటిని బయలుపరుస్తాడు. కాబట్టి ప్రార్థించు తల్లుల వస్త్రమును పట్టుకొందము, మన పిల్లల కొరకు ప్రార్థించుటకు సిద్ధముగా ఉందుముగాక మరియు దేవునికి మరియు వారికి మధ్యలో మనము నిలువబడుదుముగాక.

*******

# కావలయును

ప్రతిధ్వనించుపిలుపు యొక్క
నెహెమ్యా బైబిల్ కళాశాల, చెన్నై
ఎటిఎ-సభ్యత్వము కొరకు రిజిస్టర్డ్ చేసుకొన్న అభ్యర్థి

డీన్ ( రెసిడెన్షియల్):
యమ్. డివ్ లేక యమ్. టి హెచ్ డిగ్రీ
మరియు అనుభవముకలిగిన హిందీ వేదాంతి. బోర్డింగ్ మరియు లాడ్జింగ్ మరియు జీతము ఇవ్వబడును.
అర్హత కలిగిన విద్యార్థులు ఈ క్రింది చిరునామాకు పంపించగలరు:
E.mail: sam@echoofhiscall.org
whatsApp: (+91) 98412 71858

## చదువరులారా, శ్రద్ధతో గమనించండి!
## పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ యొక్క జీవితచరిత్ర!

మేము పాస్టర్ యస్. శ్యామ్ సెల్వరాజ్ యొక్క జీవితచరిత్రను పుస్తక రూపములో ప్రచురించు కార్యమును పూర్తిచేయు చివరిదశలలో ఉన్నాము. మేము మీ సాక్ష్యములను కోరుకొనుచున్నాము, అవి పది వరుసలు మాత్రమే ఉండాలి మరియు అవి అతని పరిచర్య ద్వారా దేవుడు మీ ఆత్మీయ అభివృద్ధిలో ఏ విధముగా సహాయము చేశాడో తెలియజేసేవిగా ఉండాలి. అదనముగా, జీవితచరిత్రలో మీ చిత్రమును ఉంచుటకుగాను మీరు మాకు దానిని పంపించినట్లయితే మేము ఎంతగానో సంతోషించువారమైయున్నాము.

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/24-26 WPP.No.TN/PMG(CCR)/WPP-217/24-26

## Echo of His Call

**యూట్యూబ్**

దయచేసి సబ్‌స్క్రైబ్ చేయుము

మీకు సమయము దొరికినప్పుడు మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ చానల్‌ను చూచి సబ్‌స్క్రైబ్ చేయుము.

కృతజ్ఞతలు

- సంపాదకుడు.

## OUR BANK DETAILS:

### *1. Bank : State Bank of India*

Branch : **Triplicane, Chennai-5**
Name : **S. Sam Selva Raj**
A/C No. : **1023 2934 679**
IFSC : **SBIN 00 00 249**
SWIFT CODE : **SBI NIN BB 455**

### *2. Bank : ICICI Bank*

Branch : **Anna Salai, Chennai-6**
Name : **Echo of His Call**
A/C No. : **6038 0502 2319**
IFSC : **ICIC 000 6038**

### *3. Bank : State Bank of India*

(This Account is for Tax Exemption for Indians only )

Branch : **Triplicane, Chennai-5**
Name : **Echo of His Call Educational Trust**
A/C No. : **1023 2923 805**
IFSC : **SBIN 00 00 249**

**Google Pay: 98410 71858**
**PayPal : SAM SELVA RAJ**

*****

**E.mail : sam@echoofhiscall.org**

# ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-  జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/24-26
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/24-26
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS / 1 Patrika Channel"
on 6th MAY, 2024

If un-delivered please return to:
**ECHO OF HIS CALL (TELUGU)**
P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

*JESUS LOVES YOU!*

To

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers,** New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**